# ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయండి

-ఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్ విడుదల

**హత్నూర, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాదులో జరిగే వేల గొంతుల లక్ష డప్పుల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈకార్యక్రమానికి హాజరైన, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గందగళ్ళ ప్రసాద్మాదిగ మాట్లాడుతూ, ప్రపంచమే మాదిగల వైపు చూసేవిధంగా మన డప్పు, మన ఆట, మన పాట, మన సంస్కృతిని ప్రపంచానికి తెలిసే విధంగా ప్రపంచ చరిత్రలో నిలిచిపోయేలా మన ప్రదర్శన ఉండాలని అన్నారు.

ఈకార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా గౌరవ అధ్యక్షులు గంధగళ్ళ వీరయ్యమాదిగ, చిలక్షెడ్ మండల ఇంచార్జ్ ఆశనోల్ల దుర్గదాస్మాదిగ మండల ఇంచార్జ్ నల్లోల్ల మొగులయ్య, ఎల్లయ్యమాదిగ నవీన్ మాదిగ కృష్ణ, నాగేష్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# లైసెన్స్ ఉన్న తుపాకులను ఈనెల 8లోపు డిపాజిట్ చేయాలి

-సిపి డా॥అనురాధ

**సిద్ధిపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:**

గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ ఉన్న తుపాకులను స్థానిక పోలీసుస్టేషన్లలో అప్పగించాలని సిపి డాక్టర్ అనురాధ సూచించారు. శనివారం అమె మాట్లాడుతూ ఈనెల 8వ తేదీలోపు తుపాకులను డిపాజిట్ చేయాలన్నారు. ఎన్నికలకోడ్ పూర్తికాగానే తిరిగి నిబంధనల ప్రకారం తీసుకోవాలన్నారు. తుపాకులు డిపాజిట్ చేయనివారిపై ఎలక్షన్కమిషన్ ఆదేశానుసారంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు, ప్రజాప్రతినిధులు తుచ తప్పకుండా పాటించాలన్నారు.

# నరసింహస్వామి గొప్ప మహిమాన్వితుడు

-మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్రావు



పుల్లూరు నరసింహస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న హరీష్రావు

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

పుల్లూరు నరసింహస్వామి గొప్ప మహిమాన్వితం గల దేవుడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు అన్నారు. సిద్ధిపేట రూరల్ మండలపరిధిలోని పుల్లూరుగ్రామంలో జరుగుతున్న బండజాతర చివరి రోజు ఉత్సవాలలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లూరుబండ వేలాదిభక్తుల దర్శనంతో పునీతం అయిందన్నారు. పుల్లూరుబండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహస్వామి స్వయంగా వెలిశారని తెలిపారు. బండపై కోట్లాది రూపాయలతో అభివృద్ధిపనులు చేపట్టి పూర్తిచేయడం జరిగిందన్నారు. భవిష్యత్లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో అర్చకులు, పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమ్మ దీవెనతో అందరికీ మంచి జరగాలి...**

పెద్దమ్మ దీవెనతో అందరికి అన్నింటా మంచి జరగాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు అన్నారు. సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సిద్ధిపేట పట్టణంలోని ముర్షద్గడ్డ దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# నార్కొటిక్స్ డాగ్స్తో తనిఖీలు



నార్కొటిక్స్ డాగ్స్తో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**కోహెడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణకై నార్కటిక్స్ డాగ్స్తో శనివారం మండలకేంద్రంలోని కోహెడ, తంగళ్లపల్లిలో శనివారం కిరాణాషాపులు, హోటల్స్, ఇతర అనుమానస్పదప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా హెడ్కానిస్టేబుల్ మాట్లాడుతూ యువత తాత్కాలిక ఆనందంకోసం జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా అమ్మినా,కలిగి ఉన్నా వెంటనే డయల్ 100కు లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ఫ్రీ నంబరు 1908కి కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు శంకర్, నవీన్కుమార్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



వాటర్ ట్యాంక్ను పరిశీలిస్తున్న అధికారులు

**మర్కుక్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):**

రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎంపిడిఓ అశోక్కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పాతూరు, ఇప్పలగూడెం గ్రామాల్లో మిషన్ భగీరథ డిఈ ప్రవీణ్, ఏఈ గిరిధర్, అసిస్టెంట్ ఇంజనీర్ భానుప్రియ, ఎంపిఓ శాంతి, గ్రామకార్యదర్శితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీనుండి 10వ తేదీవరకు గ్రామాల్లో పర్యటించి పలు అంశాల పట్ల నివేదికలు తయారుచేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచులు ప్రసన్న సుధాకర్రెడ్డి, అరుణ నర్సింలు, కార్యదర్శులు నీలిమ, సంగీత పాల్గొన్నారు.

# కేంద్రబడ్జెట్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

-గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీమాసాహెబ్

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీమాసాహెబ్ అన్నారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, గతంలో ఎప్పుడూ లేనివిధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి అన్యాయం జరిగేలా బడ్జెట్ ఉందని ఆరోపించారు. వికసిత భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్రప్రభుత్వం గిరిజనులను ఈ బడ్జెట్తో పేదరికంలో నెట్టాలని చూస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయించాల్సిన గిరిజన సబ్ప్లాన్లో గిరిజనులకు సంబంధంలేని వారితో కేటాయింపు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆరోపించారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర అధికారులు

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్, అదనపుకలెక్టర్ నగేష్తో కలిసి ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్ శాసనమండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాలవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలుచేయాలని, 24గంటలు, 48గంటలు, 72గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయపార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడరాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తిస్థాయిలో అమలుచేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3నుంచి ఫిబ్రవరి 10వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ, ఫిబ్రవరి 13లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సిఈవో అధికారులకు ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలులేదని అన్నారు. పోలింగ్కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ మెదక్జిల్లాలో ఎన్నికల నియమావళికి సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో అదనపుకలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జైచంద్రారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 1, ప్రభాతవార్త:**

సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లాకలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్రస్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని, మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు. ఈ ఆఫీస్ విధానాన్ని పకడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పని చేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని, అందువల్ల కలెక్టర్తోసహా ప్రతి ఆఫీసర్పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. సామాజిక కార్యక్రమాల్లో సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అధికారులు పాల్గొనాలన్నారు. అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో పీడి శ్రీనివాసరావు, జెడ్పీ సిఈవో ఎల్లయ్య, డిపివో యాదయ్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ ఫినిట్ ఎలిమెంట్ డెవలపర్స్ కార్యక్రమం

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

హైదరాబాద్లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శనివారం 8వ నేషనల్ ఫినిట్ ఎలిమెంట్ డెవలపర్స్/ఫీస్ట్ యూజర్స్ మీట్ (ఎన్ఎఫ్ఈడి) జరిగింది. ఈసమావేశాన్ని ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ప్రముఖ కేంద్రమైన విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్సి) ఐఐటి హైదరాబాద్తో కలిసి నిర్వహించింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మొదటి, రెండవ తరం ఐఐటి, ఐఐటి హైదరాబాద్కు ఘనత దక్కింది. దేశీయంగా అభివృద్ధి చేయబడిన పరిమిత మూలక ఆధారిత నిర్మాణ విశ్లేషణ సాఫ్ట్వేర్, ఫినిట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ స్ట్రక్చర్స్ (ఎఫ్ఈఏఎస్టి )ను ప్రోత్సహించడానికి పరిశ్రమ నాయకులు, విద్యావేత్తలు, పరిశోధకులను ఒకచోట చేర్చడానికి ఈ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, ఇస్రో డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్నాయర్ ప్రారంభించారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తన వీడియోసందేశంలో ఫినిట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ స్ట్రక్చర్స్ సాఫ్ట్వేర్ సామర్థ్యాలను, స్వదేశీ సాఫ్ట్వేర్ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఫినిట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ స్ట్రక్చర్స్, సాఫ్ట్వేర్ను ఉపయోగించి డిజైన్ పోటీలు అనుబంధ అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ బిఎస్ మూర్తి, ఇస్రో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎకె అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్య అతిథిగా హాజరైన ఇస్రో డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్నాయర్**




కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్నాయర్

# కెసిఆర్ను కలిసిన యువనేత



కెసిఆర్ను కలిసిన టిఆర్ఎస్ యువనేత వనరుగారి శ్రీకాంత్

**హత్నూర, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కెసిఆర్ను హత్నూర మండలానికి చెందిన, నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యువనేత వనరుగారి శ్రీకాంత్ కెసిఆర్ ఫామ్హౌస్లో కెసిఆర్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్పై ఉన్న అభిమానంతో కలవడానికి ఇక్కడి వరకు వచ్చానని, నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారులకు రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు.

# బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించిన కేంద్రం

**హత్నూర, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

శనివారం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్తో తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని కాంగ్రెస్ యువనేత అజీజ్ ఆరోపించారు. రాష్ట్రానికి ట్రిబుల్ఐటీ, ఐఐఎంనవోదయ, సైనిక్పాఠశాలలు, వంటి పలుడిమాండ్లు చాలా సంవత్సరాల నుంచి వస్తున్నప్పటికీ వాటిని విస్మరించారని ఆరోపించారు. రాష్ట్రం నుండి 8మంది ఎంపిలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి తగిన న్యాయం చేయలేకపోయారని విమర్శించారు. ఎన్నికలు జరిగే బీహార్రాష్ట్రంపై వివరాలు కురిపించారని, పేద, మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేశారని అజీజ్ ఆరోపించారు.

# కొండపోచమ్మసాగర్ నుండి హల్దీ ప్రాజెక్టులోకి నీటివిడుదల

**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

కొండపోచమ్మసాగర్ నుండి ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని హకీంపేట వద్ద గల హల్దీ ప్రాజెక్టులోకి శనివారం సాగునీటిని విడుదల చేశారు. సాగునీటి విడుదలకు కృషిచేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి ఆవుల రాజిరెడ్డి, నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, ఈఎన్ఛీ హరిరామ్లకు హల్దీ వాగు పరిసర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపిపి సుధాకర్ గౌడ్, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణపై పక్షపాతం

-సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

కేంద్రబడ్జెట్ తూర్పురాష్ట్రాలకు వెళ్లిందని దక్షిణాదిరాష్ట్రాల వైపు కేంద్ర ఆర్థికశాఖమంత్రి చూడలేదని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కేంద్ర బడ్జెట్పై ఆయన స్పందిస్తూ కేంద్ర బిజెపిప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుందని, రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, బిజెపి,కాంగ్రెస్ ఎంపిలు సమాధానం చెప్పాలని డిమాండ్చేశారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. పబ్లిక్సెక్టార్ స్థానంలో ఉపాధికల్పన కోసం చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్రబడ్జెట్లో ప్రాధాన్యం లేదని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.



మాట్లాడుతున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విసుగొచ్చేసింది

-టిక్ టిక్ లేదు టంగ్ టంగ్ లేదు

-రైతుల పక్షన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తా

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు



రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్రావు

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ప్రభుత్వంపై ప్రజలకు విసుగొచ్చేసిందని..టిక్ టిక్ అన్నారు టిక్ టిక్ లేదు టంగ్ టంగ్ లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్రావు అన్నారు. సిద్ధిపేట రూరల్ మండలపరిధిలోని బండచర్లపల్లి గ్రామస్థులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపక్షాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్పక్షాన మోసపూరిత ప్రభుత్వతీరును ఎండగడతా.. రైతుల హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. రైతులు కష్టపడితేనే దేశం బతుకుతుందని రైతులను మోసంచేయడం సరికాదన్నారు. ఈసందర్భంగా పలువురు రైతులు తమ గోడును హరీష్రావు ముందు వెళ్లబోసుకున్నారు.

# కుటుంబసభ్యులకు తెలియకుండా ఇల్లు అక్రమ రిజిస్ట్రేషన్

-న్యాయం చేయాలని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో బాధితురాలి ఫిర్యాదు

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

తల్లి,తమ్ముడికి తెలియకుండా పెద్ద కుమారుడు తన భర్త కట్టించిన ఇంటిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఈవిషయంలో తనకు తగున్యాయం చేయాలనికోరుతూ మండలంలోని పొట్లపల్లి గ్రామానికిచెందిన బత్తిని లచ్చవ్వ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.వివరాల్లోకి వెళ్తే రెండు సంవత్సరాల క్రితం తనభర్త కొమురయ్య చనిపోగా తాను తన చిన్నకుమారుడికి మతిస్థిమితం లేకపోవడంతో ఇద్దరు వారి కూతుళ్ల వద్దనే జీవిస్తున్నామని, అయితే తన ఇద్దరుకుమారులకు రావాల్సిన ఉమ్మడి ఆస్తిని తన పెద్ద కుమారుడు సంతకాలను ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. తనభర్త సంపాదించిన ఆస్థిని పెద్దకొడుకు పట్టా చేసుకోవడంతో పాటు అదే ఆస్థిని తెలివిగా తన కుమారుడి మీదకు మార్చుకున్నారని ఈ విషయంలో తనకు న్యాయం జరిగేవిధంగా చూడాలని వేడుకున్నట్లు చెప్పారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

హుస్నాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్ (ఆదర్శపాఠశాల)లో 6వ తరగతితో పాటు 7 నుండి10వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో ప్రవేశాల కోసం తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 28వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వాహనాలు ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలు

**టేక్మాల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

ఎదురెదురుగా బైకు,ఎక్సల్లు ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలైన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్పల్లి జాతీయ రహదారిని అనుకొని ఉన్న సర్వీస్రోడ్డుపై శనివారం సంఘటన చోటు చేసుకుంది. అల్లాదుర్గం మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి చెందిన సురేందర్ (35) అనే యువకుడు బొడ్మట్పల్లి నుండి ముప్పారం వైపు వెళుతుండగా ఐబి తాండకు చెందిన గణపతి నాయక్ బొడ్మట్పల్లి వైపు వస్తుండగా ఇరువురు ఎదురెదురుగా బైకులు ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. సురేందర్ అనే వ్యక్తికి తలకు బలమైన గాయం పగలడంతో అక్కడికక్కడే స్పృహకోల్పోవడంతో ఇరువురిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో సురేందర్ అనే యువకుడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**బెజ్జంకి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**

గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన సోము కొమురయ్య(58) గత కొద్దియేండ్లుగా కూరగాయలు అమ్ముకుంటూ జీవిస్తున్నారు. శుక్రవారం యథావిధిగా కూరగాయలు విక్రయించి తన ద్విచక్ర వాహనంపై రేగులపల్లి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా గ్రామ శివారులో గల రోడ్డు దాటుతుండగా వెనక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఆయన మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## పెద్దమ్మ దేవాలయంలో ప్రేమ వివాహం



వివాహం చేసుకుంటున్న ప్రేమజంట

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః** రామాయంపేట పట్టణంలోని పెద్దమ్మ దేవాలయం వద్ద శనివారం నాడు ప్రేమవివాహం జరిగింది. ఇరుకుటుంబాల కథనం ప్రకారం చేగుంట మండలంఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మామిడాల వినయ్, రామాయంపేట పట్టణానికి చెందిన మర్రికింది రేవతి గతరెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అప్పటినుండి వినయ్ నుండి సరైన స్పందన లేకపోవడంతో, శనివారంనాడు రేవతి రామాయంపేట పోలీసులను ఆశ్రయించింది. ఇరు కుటుంబాల సభ్యులను పిలిచి, రామాయంపేట ఎస్ఐ బాలరాజు కౌన్సిలింగ్ చేశారు. ఇరు కుటుంబాల ఒప్పందం మేరకు స్థానిక పెద్దమ్మ దేవాలయంలో శనివారం నాడు వివాహం జరిపించారు.

## మార్కండేయ జయంతి



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః** శనివారం నాడు రామాయంపేట పట్టణలో మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కుల బాంధవులకు కుల దైవం అయిన మార్కండేయ జయంతి సందర్భంగా వారు రామాయంపేట పట్టణంలోని మార్కండేయ గుడిలో ఆదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం 9.30 నిమిషాలకు మహంకాళి దేవస్థానం నుండి మార్కండేయ మందిరం వరకు ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం దేవాలయంలో హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం సంఘం భవనంలో నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దెల సత్యం, మండల శాఖ అధ్యక్షులు మద్దెల రమేష్‌తో పాటు బల్ల యాదగిరి, బల్ల పెంటయ్య, బల్ల రాజయ్య, కైరంకొండ రాజమౌళి, మోహన్, రామచంద్రం, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
నేటినుండి అయ్యప్పస్వామి దేవాలయం ఏకాదశ (11)వ వార్షికోత్సవాలు....

## విద్యుత్‌దీపాలతో వార్షికోత్సవాలకు ముస్తాబైన దేవాలయం



వార్షికోత్సవానికి ముస్తాబైన అయ్యప్ప స్వామి దేవాలయం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః** రామాయంపేట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చిదానంద భువనేశ్వర స్వామి సమేత అయ్యప్ప స్వామి దేవాలయం ఏకాదశ (11)వ వార్సికోత్సవాలు అయ్యప్ప సేవా సమితి రామాయంపేట ఆధ్వర్యంలో ఆదివారం నుండి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. 2వతేది ఆదివారం నాడు ప్రారంభమై మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 2వ తేది ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, మాతృక పూజ, ఋత్విక్ వరణము, మంటప ఆవాహనములు, అగ్నిప్రతిష్ట. 3వ తేది సోమవారం నాడు ఉదయం 8 గంటలకు మంటప పూజలు, హవనములు, విశేష హవనములు, మూల మంత్ర హవనములు, సాయంత్రం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ. 4వ తేది మంగళవారము రథసప్తమి రోజున ఉదయం 8.30 గంటలకు మంటప పూజలు, విశేష హవనములు, మూలమంత్ర హవనములు, ఉదయం 11.30 గంటలకు పూర్ణాహుతి, మధ్యాహ్నం 12 గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం తదుపరి అన్నప్రసాద వితరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## తెల్లాపూర్‌లో ఎస్టీపి నిర్మాణానికి 60 కోట్లు



విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను ఎంపి రఘునందన్‌రావు నెరవేర్చేతూ ప్రజల మనిషిగా అందరి అభినందనలు అందుకుంటున్నట్లు తెల్లాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు బి రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం తెల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాంబాబు, మల్లేపల్లి రాజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎస్టీపి నిర్మాణానికి ఎంపి రఘునందన్‌రావు 60 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్టీపికి 60 కోట్లు మంజూరు చేయించిన ఎంపి రఘునందన్‌రావుకు, రాష్ట్ర ప్రభుత్వానికి బిజపి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బిజెపి నాయకులు ప్రవీణ్ యాదవ్, ప్రసన్న కృష్ణ యాదవ్, రాజిరెడ్డి, రిషికేష్, మాణిక్‌రెడ్డి,రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్‌చైర్మన్ మాధవరెడ్డికి సన్మానం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ వైఎస్‌చైర్మన్‌గా పదవీకాలం పూర్తిచేసుకున్న పలుగుల మాధవరెడ్డిని సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాధవరెడ్డిని శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. పదవీలో లేకున్నా ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారం చేయించేందుకు కృషి చేస్తానని పిఎంఆర్ తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కట్టా జనార్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కొమ్మిడి రాఘవరెడ్డి, సొసైటీ మాజీ డైరక్టర్ కొంతం అంజిరెడ్డి ు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే పాఠశాలను కడ్తాల్‌లో ఏర్పాటు చేయాలి



**కడ్తాల్, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :**
కడ్తాల మండల కేంద్రానికి మం జూరైన మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఇబ్రహీంపట్నం నుండి తిరిగి కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ సిఎల్ విఘ్నేశ్వరయ్య, చారకొండ వెంకటేష్ లకు వినతి పత్రం అందజేసినట్లు యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, తెలం గాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘువేం దర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడ్తాల మండలం లో 2019 సంవత్సరానికి సంబంధించిన బీసీ వెల్ఫేర్ గురుకుల మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల భవనం లేక ఇబ్రహీం పట్నం నియోజక వర్గంలోని యాచారంలో ఏర్పాటు చేసి అక్కడే కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్నదని ఆయన తెలిపారు. కడ్తాలకు మంజూరైన పాఠశాలను భవనం లేని కారణంగా యాచారంలో ఏర్పాటు చేయడంపై కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.మండలానికి చెందిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మండల కేంద్రంలోని విద్య అందించాలని కోరుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆయన తెలిపారు.
కడ్తాల్ పట్టణ కేంద్రంలో పాఠశాలను ఏర్పాటు చేస్తే బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు రవాణా ఖర్చులు, అలాగే ఇబ్బందులు తగ్గుతాయనీ ఆయన అన్నారు. సమస్యను విన్న విద్యా కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి త్వరలో పాఠశాలను కడ్తాల్ లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, భద్రమోని నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**తలకొండపల్లి ఫిబ్రవరి 1: ప్రభాత వార్త;** స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం లో ప్రభుత్వాలు విఫలం కావడం చాలా బాధాకరం.ఇంకాచాలా ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు లేకపోవడం, విద్యలో కీలకమైన ప్రాథ మిక విద్యను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని ఎస్‌జిటియూ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య ఆవేదన వ్యక్తం చేశా రు, చుక్కా పూర్ ప్రాథమిక పాఠశాలలో డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్య క్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పాండు, ఉపాధ్యాయులు సాయిబాబా, రజిని పాల్గొన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షురాలికి ఘనంగా సన్మానం

**కేశంపేట ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన రాధిక రమేష్ గౌడ్‌ని శనివారం ఆమె స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపామని అన్నారు బీజేవైఎం కేశంపేట మండల అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటేనే క్రమశిక్షణకు నిదర్శ నమని, సామాన్య కార్యకర్తగా ఉన్న మహిళకు మండల అధ్యక్షురాలు పదవి ఇచ్చిందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా పని చేస్తూ ముందుకెళ్తామని ఆయన అన్నారు. బీజేవైఎం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుణ్ణి వరించిన ప్రశంస పత్రం

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త:** యావత్ ప్రపంచానికి అహింస పాఠం నేర్పిన స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మగాంధీ జనవరి 30 గత గురువారం 77వ వర్ధంతి నేపథ్యంలో వర్తివెల్నెస్ ఫౌండేషన్ న్యూఢిల్లీ దేశ నలుమూలాల పలు రంగాలలో సేవలు అందిస్తున్న ప్రతిభామూర్తులను గుర్తించి వారికి ప్రశంస పత్రాలను ప్రధానం జేశారు.ఈ సంధర్భంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్.సున్నపు అశోక్ తన చిత్రకళ ప్రస్థానం గురించి మన అందరికీ విధితమే.తన చిత్రకళా సేవకు గుర్తింపుగా జాతిపిత స్మృతిలో సర్వోదయ కర్మయోగి సమ్మాన్ ప్రశంస పత్రాన్ని ఫౌండర్ వ్యవస్థాప కుడు మాన్సీ బాజ్‌పాయ్ ఆన్‌లైన్ వేదికలో పర్చువల్ సర్టిఫికెట్‌ని అందజేసినట్లు అశోక్ తెలిపారు.

## లక్ష బాటను కాపాడండి తహసిల్దార్‌కు వినతి పత్రం

**కేశంపేట ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామ పరిధిలో గల వ్యవసాయ పొలాలకు వెళ్లే నక్ష బాటను గ్రామానికి చెందిన కొంతమంది కబ్జా చేస్తున్నారని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్య తీసుకుని లక్ష బాటను కాపాడాలని శనివారం స్థానిక తహసిల్దార్ ఆజం అలీ కు వినతి పత్రాన్ని అందజేసిన రైతులు. గ్రామానికి చెందిన రైతులు తెలిపిన వివరాల ప్రకారం 194,191,159/3,159/3/అ/5, 159/3/అ/6, 159/4, గల సర్వే నెంబర్లలో సుమారుగా 30 ఎకరాలు ఉంటుందని మా భూములను అనుకుని ఉన్న నక్షబాటను కొందరు వ్యక్తులు రాత్రి సమయంలో కబ్జాకు గురి చేస్తున్నారని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, కాబట్టి వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులను ఆదుకోవాలని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మల్లేష్, రొల్లు యాదయ్య, రాజు, భూపాల్, అంజయ్య, దామోదర్, మల్లయ్య పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 01) :** అధికారంలో లేనంత మాత్రాన మనం భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ మనందరికీ అండగా నిలుస్తుందనే విషయాన్ని మర్చిపోవద్దని బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్ పార్టీ శ్రేణులకు భరోసానిచ్చారు. అధైర్యపడితే ప్రజల పక్షాన పనిచేయలేమని, రాజకీయాలలో గెలుపోటములు సహజమేననే విషయాన్ని పార్టీ శ్రేణులు తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ కార్యకర్తలు, నాయకులను కలిసిన సందర్భంగా ఆయన తన అభిప్రాయాలను పంచుకొని పలు సూచనలు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన గెలుపుమే లక్ష్యంగా పనిచేయాలని, అందుకోసం తీవ్రంగా కష్టపడి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మన హయాంలో జరిగిన అభివృద్ధిపై స్థానికంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలకు ఖచ్చితంగా పదవులు వస్తాయనే విషయాన్ని గుర్తించుకోవాలని కోరారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌కు ఘన స్వాగతం



**పూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని దాస్యనాయక్ తాండలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం వెళుతున్న కేటిఆర్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ సినియర్ నాయకులు ప్రవీణ్‌కు మార్‌లకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమన్‌గుర్తి గేటు వద్ద గజమాల,శాలువాల,పూలతో విరజల్లుతూ సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కెటిఆర్ పార్టీజెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కుల్కచర్లకు బారీర్యాలీగా తరళి వెళ్లారు.ఈ కార్యాక్రమంలో మాజీ ఎంపి బాల్కా సుమన్, మాజీ ఎమ్మెల్సీ శంభుపురి రాజు,రాష్ట్రపార్టీ నాయకులు అనీల్‌రెడ్డి,మాజీ ఎంపి పి మల్లేశం, మాజీ సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్,మండలపార్టీ సీనియర్ నాయకులు దేవనోనిగూడెం వెంకటయ్య,లక్కం సత్యనారాయణ, ఉదానరావు, అశోక్, భాస్కర్‌రెడ్డి, మాణిక్యంగౌడ్, నవాజ్‌రెడ్డి,ఎం రామచంద్రారెడ్డి, రాంరెడ్డి, అమీర్‌అలీ ,రాజేందర్‌రెడ్డి, రయీస్‌ఖాన్, అన్వర్, సి.హెచ్ నర్సింహ్మా, బుచ్చిరెడ్డి,ఆదిల్. జాహెద్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### దోమలో..

**దోమ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలము దేశ్యానాయక్‌తాండాలో ఎస్‌టి నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శనివారం విగ్రహం ప్రారంభోత్సవమునకు తాండా నాయకులు కేటిఆర్‌ను ఆహ్వానించడముతో పర్గి నియోజక వర్గంలోని మాజి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డితో పాటు అన్ని మండలాల బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్బముగ దోమ మండలములోని పర్గి నుండి మహబుబ్‌నగర్ వెళ్ళె మెన్ రోడ్డుపై ఉన్న బొంపల్లి,బాస్పల్లి,గోడుగోనిపల్లి, మోత్కూర్ గ్రామములో ప్రదాన చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు కాషాయజెం డాలు కట్టి అలంకరించారు. ప్రదాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను కెటిఆర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండలసర్పంచుల సంఘం మాజి అద్య క్షులు రాజిరెడ్డి, బిఆర్ఎస్ అద్యక్షులు గోపాల్‌గౌడ్,మాజి జడ్‌పిటిసి లక్ష్మయ్య, మాజియంపిపి రాజగోపాలాచారి,పిఎసిఎస్ మాజి చైర్మెన్ వార్లరమేశ్,మాజి వైస్‌యంపిపి మల్లేశం, మాజి సర్పంచులు లక్ష్మినారా యణ గౌడ్, రాకొండ వెంకటయ్య, కొండారెడ్డి, నవాజ్‌రెడ్డి, మాజి కోఆప్షన్ సభ్యులు సలీం, ఖాజ పాషా, బాస్పల్లి నాయకులు,బొంపల్లి గ్రామ నాయకులు పాల్గోన్నారు.

## సిఎం సహాయనిది చెక్కుల అందజేత

**షాబాద్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి పామేనా భీమ్ భరత్, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్ రెడ్డి లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంటట్లు చెన్నయ్య, నర్సింలు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చంద్రయ్య, సర్దార్ నగర్ ఏఎంసీ డైరెక్టర్లు అక్తర్ పాషా, శ్రీరామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు తమ్మాలి రవీందర్, చెన్నయ్య, అశోక్, నాయకులు పీసరి వెంకటరెడ్డి, పెంటారెడ్డి, అస్మత్ పాషా, రవీందర్ రెడ్డి, బందయ్య, సురేందర్, మల్లారెడ్డి, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయంలో అన్నప్రసాద వితరణకు విరాళం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఫిబ్రవరి 01) :** షాద్‌నగర్ పట్టణంలోని 22, 23వ వార్డులలో వెలసిన కట్ట మైసమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారని, ఈ కార్యక్రమానికి తమవంతు సాయంగా పట్టణానికి చెందిన పలబట్ల పాండురంగం, పలబట్ల శివ (వెంకటరమణ జ్యువెల్లర్స్) గతంలో రెండు లక్షలు అందజేయగా, ఇప్పుడు లక్ష రూపాయలను మరోసారి అదనంగా ఇచ్చిన తమ గొప్ప మనసును చాటుకున్నారని శ్రీధర్ తెలిపారు. వారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడెల్లి శ్రీనివాస్, మంచిర్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కొత్తూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఓయూ వీసీగా మాదిగ సామాజిక వ్యక్తి ప్రొ.కుమార్ మొలుగారం, మాదిగ సామాజిక చెందిన చెందిన డా.సంగీతని సీఎం ఫేషిలో నియమించి మాదిగలకు దక్కిన గౌరవం. శనివారం మొగిలిగిద్ద బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణంపై స్పష్టత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపిన ఎస్సీ వర్గీయులు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పులో రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి వాదనలు కీలకమైనవి. సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ ఒక గంటలో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అనుకూలం అని తీర్మాణం. ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా తీర్మాణం చేయాలని విజ్ఞప్తి చేసిన షాద్‌నగర్ నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు కరోళ్ల సురేందర్. శనివారం కొత్తూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు కరోళ్ల సురేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని, మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తు వస్తుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందకృష్ణ మాదిగని మొదటి నుండి గౌరవిస్తారన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాంటి మహానాయకులు కూడా మందకృష్ణ మాదిగని మొదటి నుండి గౌరవిస్తారని అన్నారు. గతంలో కూడా మంద కృష్ణమాదిగని గౌరవించే ఆరోగ్యశ్రీ లాంటి మంచి పథకానికి శ్రీకారం చుట్టారు. ఎస్సీ వర్గీకరణంపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మేము అనుకూలం అని స్పష్టమైన తీర్మాణం చేసి, షమిమ్ అక్తర్ కమిషన్ ఏర్పాటు చేసి వర్గీకరణ ప్రక్రియ కూడా మొదలు పెట్టింది. మాదిగ ఉపకులాల కేసుల్లో



బలమైన వాదనలు వినిపించేలా మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో న్యాయవాధులను నియమించిందన్నారు. సీఎం ఫేషిలో కూడా డా.సంగీతని నియమించి, 100ఏళ్లలో ఎప్పుడు కూడా వీసీగా ఉండని ఎస్సీ మాదిగలను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉస్మానియా వైస్ చాన్సలర్‌గా నియమించి మాదిగలను గౌరవించిందన్నారు. నిన్న జరిగిన మొగిలిగిద్ద బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై స్పష్టత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 7జరిగే వేల గొంతులు లక్ష డప్పుల సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్కమర్రి నర్సింలు, మహ్మద్ హుస్సెన్, జానిగ జగన్,

## శివనామస్మరణతో మారుమోగిన బుగ్గోనిగూడ



**నందిగామ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** నందిగామ మండలం బుగ్గోని గూడ శివారులో ఉన్న శ్రీ కాశి అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం సందర్భంగా బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శివయ్య చల్లని ఆశీర్వాదంతో ప్రజలందరికీ. లక్షీ  ్మ కటాక్షం సిద్ధించాలని, అందరికీ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మంచి జరిగేలా దీవించమని ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం భక్తులకు బుగ్గోని గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బుగ్గ నర్సింలు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, బుగ్గ శ్రవణ్. జి రామ చంద్రి, బుగ్గ నరేష్, బుగ్గ కుమార్, బుగ్గ శ్రీనివాస్ బుగ్గ యాదయ్య, భాస్కర్, ఆర్ శేఖర్, పసుల బుచ్చయ్య, ఎం అంజ అంజం గౌడ్, బి వీరేందర్ గౌడ్, కొమ్ము కృష్ణ, కావలి కృష్ణ, డి.ఎస్.పి,గుండాల వేణుగోపాల్, సాములయ్య,జాలగూడెం రాజు, పసుల పాండు, కూతురు పాండు, వడ్ల శేఖర్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి బిడ్డలకు.. విద్యాబుద్ధులు

### వర్క్ సైట్ పాఠశాలకు అనూహ్య స్పందన

**నందిగామ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఉపాధి కోసం, ఊర్లు విడిచి పొట్టచేత పట్టుకొని నందిగామ కు వచ్చిన సీజనల్ వలస కూలీల మట్టిబిడ్డల పిల్లలు వర్క్ సైట్ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుంటూ బంగారు బాటలో పయనిస్తున్నారు. నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండ గ్రామ శివారులో ఉన్న ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న ఒరిస్సా వలస కూలీల పిల్లలకు సీ సీ ఎల్ సి స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యాయిని ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా పలక బలపాలు, పుస్తకాలు పెన్సిల్లు ఇచ్చి అక్షర జ్ఞానం నేర్పించడంతో వలస కూలీల తల్లిదండ్రులు ఆనందపడుతున్నారు. సిడి తండ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీల యజమానులు పాతులావత్ గోవింద్, లింబియా, శ్రీనివాస్, శంకర్, సేవ్యా, శంకర్ లు పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ వారికి గుడారాన్నిచ్చి, పిల్లలకు ఉచితంగా భోజన సదుపాయాలు కల్పించడం తో పాటు ఒరిస్సా ఉపాధ్యాయునికి షెల్టర్ ఇవ్వడం అభినందనీయం. .

## పది దాటినా పత్తాలేని పల్లె వెలుగు బస్సు

**ఎమ్మెల్యే గారు కనికరించండి.. సమయపాలన పాటించని ఆర్టీసీ బస్సులు**

**నందిగామ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ముందే అరకొర బస్సులు.. పైగా సమయపాలన పాటించరు.. విద్యార్థులు, రైతులు, కార్మికులు, అధికారులు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన.. పల్లె వెలుగు బస్సు రాదు.. ఎమ్మెల్యే గారు షాద్నగర్ డిపో మేనేజర్ తో మాట్లాడి పల్లె వెలుగు బస్సులు వేళలు పాటించేలా చర్యలు తీసుకోమని నందిగామ మండలం నర్సప్ప గూడ విద్యార్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మొరపెట్టుకుంటున్నారు. శనివారం ఉదయం 8:30 కు రావాల్సిన బస్సు 10 గంటలు దాటిన రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రత్యామ్నాయ వాహనాలు లేకపోవడంతో షాద్నగర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసి తమ తమ ఇళ్లకు వెళ్లిపోయినట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు..

## నందిగామలో లక్ష డప్పుల గోడ పత్రిక విడుదల

**నందిగామ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నందిగామ మండల అధ్యక్షులు చిన్న గళ్ళ అశోక్ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో జరుగనున్నా లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమం పై వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నందిగామ మండల సీనియర్ నాయకులు జాంగారి రమేష్, కోర్ణ అర్జున్, ఏపూరి కృపనందం, సప్పిడి మహేష్, ఉమ్మెత్తల బుగ్గయ్య, శివగల్ల యాదయ్య, తప్పుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడా స్థలం పరిశీలన చేసిన అధికారులు

**కొందరు ఫిబ్రవరి 1. ప్రభాతవార్త :** మండల కేంద్రంలో 50 కోట్లతో నిర్మించి తలపెట్టిన క్రీడా స్థలాన్ని శనివారం నాడు జిల్లా క్రీడలు మరియు స్పోర్ట్స్ అధికారి ఈ. వెంకటేశ్వరరావు బృందం పరిశీలించారు. కొందుర్గ తూరుపు పట్టి సర్వేనెంబర్ 19 లో రెవెన్యూ అధికారులు 7 ఎకరాల 17 గుంటల భూమిని స్థానిక డిప్యూటీ తాసిల్దార్ రాకేష్ ఆ బృందానికి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ ఆంజనేయులు, ఏమైంది ఇన్స్పెక్టర్ శివకుమార్, కే రాములు గౌడ్, బోరిగా నరేందర్, జి బి కృష్ణ, గోవర్ధన్ గౌడ్, జి నరేందర్ గౌడ్, ఏం వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాలుగోన్నారు.

## పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**చిరుదాన్యాల స్నాక్స్ అందజేత : మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్‌పల్లి,ఫిబ్రవరి,01,ప్రభాతవార్త;** పదోవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు గాను ప్రతి రోజు రూ,15, రూపాయాల స్నాక్స్ ఉడక పెట్టిన పెసర్లు, పల్లీలు బెల్లం, చిరు దాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కిట్స్, ఉడక పెట్టిన బొబ్బెర్లు, ఉల్లిపాయ పకోడి, ఉడకబెట్టిన శనుగలు, రోజుకు ఒక రకం ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులకు దాదాపు 250, మంది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి స్నాక్స్ అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లా డుతూ, తెలంగాణ ప్రభుత్వం పదోవ తరగతి విద్యార్థుల కోసం సాయంత్రం నాలుగు గంటలకు స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఇష్ట పూర్వకంగా చదివి మంచి ఉత్తీర్ణత శాతాన్ని పదవ తరగతిలో తీసుకురావాలని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, మోహన్, వెంకటనర్సింహరెడ్డి, తిరుమలయ్య, అంజయ్య, లక్ష్మణ్, యాస్మీన్‌బేగం, శ్రీనివాస్, వెంకటేశం, ఫాతిమాబేగం, నవీన్‌రాజ్‌కుమార్, మల్లేశం, యాదవరెడ్డి, దేవయ్య, గోపాల్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు,

## వేల గొంతులు లక్ష డప్పుల గోడపత్రిక ఆవిష్కరణ

**షాబాద్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మద్దిలేటి మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి శంకర్రావు శనివారం విడుదల చేశారు.ఈ ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ లో ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి మాదిగలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మన గొంతును వినిపించాలన్నారు. వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని గుర్తించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ముక్కు విశ్వం, నరసింహ, జోగు అశోక్, రామకృష్ణ, శ్రీశైలం, వెంకట్, రామచందర్, ప్రవీణ్, దర్శన్, కృష్ణ, సతీష్, రాములు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తచెదారం తొలగింపు



చెత్తాచదారాన్ని తొలగింప చేయిస్తున్న మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్

**నారాయణఖేడ్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కాలనీ వాసులు వినతి మేరకు శనివారం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ మున్సిపల్ కార్మికుల సహకారంతో తొలగింపచేశారు. మురుగు కాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతుండటంతో అటుగా వెళ్లే వారు ముక్కులు మూసుకుపి ప్రయాణం చేయాల్సి రావడం, ఇండ్ల వారు రౌండ్ ద క్లాక్‌గా తలుపులు వేసి ఉండే పరిస్థితి నెలకొనేంది. మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ మురుగు కాల్వలను శుభ్రం చేయించడంతో దుర్గంధం నుంచి ప్రజలు బయటపడంతో కాలనీ వాసు మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ వివేకానంద్, హనుమాండ్లు, బిఎస్ వీరశెట్టి, మూడ శ్రీను, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితితో వ్యక్తి మృతి

**కంది, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఇంద్రకరణ్ పోలీసుఠాణా పరిధిలోని కలివేముల గ్రామ శివారులో అనుమాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తిని గుర్తించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కలివేముల గ్రామ శివారులో సుధాకర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో కుర్మ వృతి చేసుకుని జీవనం సాగిస్తున్న రామచంద్రాపురం మండలం వెలిమెల గ్రామానికి చెందిన ఆశంగారి రాజు (37) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడన్నారు. అనుమానాస్పద స్థితి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.

## విద్యుత్ షాక్‌తో మేస్త్రి బారాజు మృతి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో మేస్త్రి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన అల్లాదుర్గంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామానికి చెందిన మేస్త్రి బాలరాజు (40) అల్లాదుర్గంలోని ఐబి చౌరస్తాలో ఇంటినిర్మణం పనులు చేస్తుండగా ఇంటి ముందున్న 11 కెవి విద్యుత్ లైన్ తగిలి షాక్‌కు గురైనాడు. విషయాన్ని గమనించి బారాజును108వాహనంలోజోగిపేటప్రభుత్వఆసుపత్రికి తరలిస్తుండగామార్గమద్యంలోకానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. ఇండ్ల ముందు ఉన్న 11 కెవి విద్యుత్ తీగలను మార్చాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఓ నిండు ప్రాణం గాల్లో కలిసిపోవాల్సి వచ్చిందని, ఆ కుటుంబం రోడ్డును పడకుండా విద్యుత్ అధికారులు ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## స్వయం ఉపాధికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోండి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** దివ్యాంగుల ఉపాధి, పునరావాసం కొరకు దివ్యాంగులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ ద్వార ఉపాధి, పునరావాసం పథకంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంగారెడ్డి జిల్లాకు బ్యాంక్ లింకేజీ లేకుండా 50వేల రూపాయల చొప్పున అందుకునేందుకు ఈ నెల 2వ తారీఖీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసోవాలని మండలఅభివృద్ధిఅధికారికవలాస్ రాజశేఖర్ సూచించారు. ఆన్‌లైన్ ధరఖాస్తుతో పాటు సంబంధిత దృవపత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని రాజశేఖర్ మండల ప్రజలకు సూచించారు. గతంలో ఆన్‌లైన్‌లో ధరకాస్తులు చేసుకుని మంజూరు కాని వారు సైతం మరో మారు ధరఖాస్తులు చేసుకోవాలని వివరించారు.

## శేఖాపూర్‌కు చేరుకున్న పాత పంటల జాతర



శేఖాపూర్‌లో పాత పంటల జాతరను స్వాగతం పలుతున్న రైతులు

**జహీరాబాద్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** డిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ పాత పంటల జాతర ఆదివారం మండల పరిధిలోని శేఖాపూర్‌కు చేరుకుంది. గ్రామానికి చేరుకన్న పాత పంటల జాతరను గ్రామస్థులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలోని పురవీధుల గుండా అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను ఆట పాటలతో ఊరేగింపు నిర్వహించారు. రసాయ ఎరువుల వాడకంతో భూముల్లో భూసారంతగ్గడంతో పాటు పంటల్లో నాణ్యత లోపిస్తోందని, ఫలితంగా వయసు సంబంధం లేకుండా రోగాల బారిన పడుతున్నారని డిడిఎస్ బాధ్యులు వివరించారు. పెంట ఎరువులతో పండే పాత పంటలైన జొన్నలు,రాగులు, సజ్జలు,తైదలు,పెసర,మినుము, కందులు, బెబ్బర్లు పండించుకుని ఆ పంటల ఆహారంతో ఆరోగ్యంగా జీవించగల్గుతామని, అందుకు ప్రతి రైతుపాత పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిడిఎస్‌మహిళాసంఘాల బాధ్యులు, డిడిఎస్ సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కబ్జా చేశారని గ్రామస్థులు నిరసన



కబ్జా చేశారంటూ గ్రామస్థులు నిరసన తెలుపుతున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామ శివారులో పదాధి దారిని ఓ ఫామ్ హౌజ్ యజమానులు కబ్జా చేశారంటే గ్రామానికి చెందిన ప్రజలు శనివారం ఫామ్ హౌజ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ రెవిన్యూ రికార్డుల ప్రకారం సర్వే నిర్వహించి కబ్జా చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## పురుగుల మందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య

**అల్లాదుర్గం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:** పురుగుల మందు సేవించి వృద్దురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అప్పాజీపల్లిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... అప్పాజీపల్లికి చెందిన గుబ్బుల పోచమ్మ (75) గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో అవస్థలు పడుతూ వస్తోంది. కడుపు నొప్ప తగ్గకపోతుండటంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం పురుగుల మందును సేవించిందన్నారు. విషయం గ్రహించిన కుమార్తె చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించగా చికిత్స అందుకుంటూ మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. మృతురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి వివరించారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలి

### వ్యవసాయ శాఖ డివిజన్ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ



డ్రోన్‌ను ప్రారంభిస్తున్న చైర్మెన్ బాదె చంద్రం

**రామాయంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక పద్దతులను అందిపుచ్చుకున్నప్పుడే రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందని రామాయంపేట వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. శనివారం నాడు రామాయంపేట పట్టణంలో ప్రాథమిక సహకార సంఘం నందు ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి ఇఫ్కో సంస్థ సుమారు 18 లక్షల విలువ చేసే డ్రోన్, ట్రాలీ ఆటోను ప్రాథమిక సంఘానికి ఉచితంగా అందజేయడం జరిగింది.

వ్యవసాయ శాఖ అధికారుల ప్రత్యేక చొరవతో ప్రాథమిక సహకార సంఘం సహకారంతో రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన యువ రైతు శ్రీకాంత్‌కు ఇఫ్కో సంస్థ ద్వారా డ్రోన్ ఫైలట్‌పై శిక్షణ ఇప్పించి రామాయంపేటమండలపరిసరప్రాంతాల్లో రైతుల పొలాల్లో పురుగుమందులు, తెగులు మందులు ద్వారా పిచికారి చేయడానికి నియమించడం జరిగింది. కార్యక్రమంలో ఇఫ్కో సంస్థ జిల్లా మేనేజర్ అట్టి డ్రోన్‌ను ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రంకు అందజేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలోనే ప్రపథమంగా రామాయంపేట పిఏసిఎస్‌ద్వారా ఈ డ్రోన్ అందించామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని చైర్మెన్ బాదె చంద్రం కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో సంస్థ మేనేజర్ చంద్రబాబు నాయుడు, వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, సాయికృష్ణ, సీఈవో పుట్టి నర్సింలుతో పాటు రైతులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి బిఆర్ఎస్‌నేత విరాళం



పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి విరాళం అందిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లాపటాన్ చెరు మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, ఎండిఆర్ పౌండేషన్ కో ఫౌండర్ పృథ్వీరాజ్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు రఘు,మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి మరియు గ్రామస్తులు సమక్షంలోఈమొత్తాన్ని అందించారు. ఈసందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూభక్తులఆధ్యాత్మిక శ్రద్ధను ప్రోత్సహించేలా అన్ని మతాల దేవాలయాల అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. గత మూడుతరాలుగా మాకుటుంబం పేదల అభ్యున్నతికి అంకితభావంతో సేవల ందిస్తోంది. ఇళ్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను మా కుటుంబం చేపట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతోంది. ఇప్పుడు నేనూ మా కుటుంబ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పటాన్‌చెరు పెద్దల సహకారంతో మరింత సమగ్రంగా ముందుకు సాగుతాను. భవిష్యత్తులో ప్రజలు ఆశించే విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని పృథ్వీరాజ్ తెలిపారు.

# రామాయంపేట బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

### పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి రాజీనామా... త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరతామని ప్రకటన



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** రామాయంపేట బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీ పట్టణ అధ్యక్షుడు, తాజా మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, సీనియర్ నాయకుడు సరాఫ్ యాదగిరిలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం నాడు వారు విలేకరుల సమావేశంఏర్పాటుచేసిరాజీనామా విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా గజవాడ నాగరాజు మాట్లాడుతూ 2019లో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రోత్సహంతో మున్సిపల్ కౌన్సిలర్‌గా బీఫామ్ అందుకొని, కౌన్సిలర్‌గా గెలిచానని తెలిపారు. ఆ తర్వాత తనపై నమ్మకం ఉంచి పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కూడా నియమించినందుకు గాను పార్టీ పెద్దలకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని ఉద్వేగంతో మాట్లాడారు. కాగా రామాయంపేట పట్టణంలోఎన్నో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి పూర్తి కావాలంటే స్థానిక ఎమ్మెల్యే సహకారం ఎంతో అవసరం అని అన్నారు.

పట్టణ అభివృద్ధి కోసం తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని, త్వరలోనేమెదక్ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో 2021 నుండి 2023 వరకు మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ఉన్నానని తెలిపారు. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో రామాయంపేట పట్టణం తగినంత అభివృద్ధి జరగ లేదని స్థానిక ప్రజలుఎంతో అసంతృప్తితో ఉన్నారన్నారు. అందుకు పట్టణఅభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పార్టీ మారేందుకు సిద్దమయ్యానన్నారు. కాగా గత 20 సంవత్సరాలుగా మైనంపల్లి హన్మంతరావు తనకు ఆప్త మిత్రుడని, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్‌రావుకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చినప్పుడే తాను కూడా కాంగ్రెస్ పార్టీలో చేరాల్సిందని, కానీ బీఆర్ఎస్ పార్టీలో తనకంటు ఒక విలువనిచ్చి, 2019మున్సిపల్ఎన్నికలలోతన చేతులతో కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫామ్‌లు ఇచ్చేబాధ్యత ఇచ్చారని, ఆబాధ్యతవారిపదవీ కాలం పూర్తయ్యేంత వరకు ఉంటుందని భావించి, మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగిసినందున ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. త్వరలోనే తమ మిత్రుడు మైనపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా భవిష్యత్తులో నేను గానీ, నా కుమారుడు గాని ప్రత్యక్ష రాజకీయాలలో పోటీచేయమని తెలిపారు. పట్టణ సీనియర్ రాజకీయ నాయకుడిగా ఉంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకుడు చింతల యాదగిరి ఉన్నారు.

## అట్టహాసంగా కల్చరల్ ఈవెంట్




విద్యార్థులకు బహుమతులను అందచేస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్షులు లాల్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** పట్టణంలోని విద్యా భారతి హై స్కూల్‌విద్యార్థులు చెన్నారెడ్డి నగర్‌లో ఈవెంట్‌ను నిర్వహించారు. విద్యార్థులు చక్కటి డాన్సులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఎక్సిబిట్స్ 30 రకాలు ప్రదర్శించి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు లాల్‌రెడ్డి, కార్యదర్శి రఘునందర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ రోటరియన్స్ రాజయ్య, సి వెంకటేశం, ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్,సంగ్రామ్‌పాటిల్‌లు విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఇదిలా ఉండగా 10వ తరగతిలో 10/10 గ్రేడ్ సాధించిన విద్యార్థులు సంజన, హాసినిలక మెడల్, నగదును అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి కృష్ణారెడ్డి, స్నేహలత, రాజేశ్వర చారి, శ్రీహరరి, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్టడీ సర్కిల్ సభ్యులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** అంబేద్కర్ స్టడీ సర్కిల్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం రాత్రి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లోస్టడీ సర్కిల్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలోఅంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య గౌతమ్, డివిజన్ అధ్యక్షులు డి శ్రీనివాస్, నాయకులు బిచ్చయ్య, విఠల్, రాం చందర్ భీంవంశీ, పట్టణ అధ్యక్షులు బి మచందర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాస్, గోపాల్, సుభాష్, ఆకాష్, దిలీప్,నర్సింలు పాల్గొన్నారు.

# నేటి నుంచి వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాలు



సింగూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం దృశ్యర

-అందంగా ఆలయం అలంకరణ

**పుల్‌కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని సింగూరు ప్రాజెక్టువద్ద కొలువున్న కళ్యాణ సుందరవెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 2వ తారీఖు నుంచి 5వ తేదీ వరకు (మాఘశుద్దపంచమి సందర్భంగా) నిర్వహించేందుకు ఆలయాన్ని, ఆలయ పరిసరాలను అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. 38సంవత్సరాల క్రితం సింగూరు ప్రాజెక్టునిర్మాణ సమయంలో ఇంజనీర్లు,ఉద్యోగులు దాతల సహకారంతో కళ్యాణ సుందర వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వారు ఉచితంగా అందచేసిన స్వామివారి విగ్రహాలను ప్రతిష్టించుకుని నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రాజెక్టు సందర్శనానికి వచ్చే భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఉత్సవాలను పురస్కరించుకుని 4 రోజుల పాటు ఆలయంలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 2వ తారీఖున పుణ్యావాచనము, అంకుర్పారణము, ధ్వజారోహనం, అగ్ని ప్రతిష్ట 3నతిరుక్కళ్యాణం, కుంకుమార్చనలు, హోమాలు, బలిహారణ, ఉంజల్‌సేవ,4న సప్తదశ కలశస్థాపన, అభిషేకం, సాముహిక సత్య నారాయణ స్వామి వ్రతములు, ఊరేగింపు తీర్థ ప్రసాద వితరణ, హోమాదులు, రథ ప్రతిష్ట, రాత్రి రథోత్సవం, 5న అవబృతతస్నానము, చక్రవరి తెప్పోత్సవము, అరగింపు,తీర్థప్రసాదవితరణ,మహదాశీర్వాదము, రుత్వికులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు బెల్లంకొండ శ్రీనివాసచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని ఆలయఅర్చకులు బెల్లం కొండ శ్రీనివాసచార్యులు సూచించారు.

## బేటీ బచావోపై బాలికల ప్రతిజ్ఞ



సిర్గాపూర్‌లో బేటీపడావోపై ప్రతిజ్ఞ చేస్తున్న బాలికలు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బాలికల విద్య ఆవశ్యకతను గుర్తు చేస్తూ చేపడుతున్న బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధి ర్సింలు, అంగన్‌వాడి టీచర్లు పార్వతి, పుష్పలతలు బాలికలకు విద్యపై అవగాహన కల్పించారు. విద్యతో దేన్నయినా సాధించవచ్చని వారు బాలికలకు గుర్తు చేశారు. పోషక విలువలు గల ఆహారాన్ని స్వీకరించాలని, క్రమ శిక్షణత విద్యను అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, నిర్మల, సంతోష్ కుమార్, మధుకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకే నెలలో 120 మందికి 108 సేవలు



120 మందికి సేవలందించిన 108 వాహనం

**సిర్గాపూర్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** మండలానికి మంజూరైన 108 అంబెలెన్స్ వాహనంతో ఒకే నెలలో 120 మంది సేవలందుకున్నారు. అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ అందుబాటులో ఉండటంతో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా అనుకున్న సమయాల్లో అసుపత్రులకు చేరుకుని చికిత్సలు అందుకున్నారు. మండలానికి 108 వాహనం వచ్చేలా చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డికి, సమయానికి తమ వద్దకు వచ్చి సేవలు అందిస్తున్న ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్, జిల్లా మేనేజర్ హుస్సేన్‌లకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అత్యవసర సమయాల్లో చికిత్స కొరకు ఆసుపత్రులకు వెళ్లేందుకు వాహనాలు దొరక్క, దొరికినా అందిన కాడికి దోచుకునే అవకాశాలు ఉండేవాని, మండలానికి 108వాహనం అందుబాటులోకి రావడంతో తమకు సౌకర్యవంతంగా ఉంటుందోనని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రౌండ్ ద క్లాక్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని మేనేజర్ జనార్ధన్ వివరించారు.

## విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ ప్రారంభం



10 విద్యార్థులకు స్నాక్స్ అందచేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, జనవరి1,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు వార్షిక ఫలితాల్లో మెరుగైన ఫలితాలు అందుకునేందుకు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకు స్నాక్స్ పంపిణి కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ పంపిణి చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా శనివారం విద్యార్థులకు స్నాక్స్ (బెల్లం పట్టీలు) పంపిణి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయులు యాదయ్య, వేణ ుగోపాల్‌రెడ్డి, నాగరాజు, సిఆర్‌పిలు సత్యనారాయణరెడ్డి, మహమూద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం



అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** పది పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నట్లు చిన్నశంకరంపేట జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దీప్తి అన్నారు. పదవ తరగతి పరీక్షల కోసం ప్రత్యేకతరగతులద్వారా సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని శనివారం జిల్లా పరిషత్ పాఠశాలల్లో ప్రారంభించారు. సాయంత్రం ఐదున్నర గంటల వరకు ప్రతి రోజు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతాయని, విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకుండా అల్పాహారాన్ని అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ప్రారంభమైన రోడ్డు పనులు:ఆనందంలో ప్రజలు



ముద్దాయిపేట వద్ద రోడ్డు పనులకు శ్రీకారం చుడుతున్న నాయకులు

**పుల్‌కల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముద్దాయిపేట చౌరస్తా నుంచి పోచారం వరకు రోడ్డు నిర్మాణానికి శనివారం నాయకులు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రోడ్డు నిర్మాణానికి గోతులు తీసి కంకర వేసి నిర్మాణం పనులకు ఆపేశారు. అటుగా వెళ్లే వాహన చోదకులు అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిన దయనీయ దుస్థితిని ఎదుర్కొన్నారు. ప్రజలు పడుతున్న పాట్లను పరిష్కరించేందుకు శనివారం గ్రామస్థులు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. గత రెండు దశాబ్దాలుగా రోడ్డు మరమ్మత్తులకు నోచుకోక ప్రజలు పడ్డ పాట్లు చెప్పనలవిగా ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, రోడ్డు పనులు పూర్తయ్యేలా నిధులు మంజూరు కావడం, నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ప్రజలు సంతోషం, ఆనందం వ్యక్త చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, కిష్టయ్యలు పేర్కొన్నారు.

## ధృవీకరణపత్రాలు వెంటనే అందజేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
గురుకుల పాఠశాలలో ప్రవేశానికి నిర్వహించే పోటీ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను రెవెన్యూ అధికారలు వెంటనే విద్యార్థులకు అందజేయాలని శనివారం స్వేరోస్ నెట్‌వర్క్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఆర్ఐ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థులకు సకాలంలో కుల, అదాయ సర్టిఫికెట్లు అందించకపోవడంతో ఇబ్బందులు పడాల్సివస్తుందన్నారు. గురుకుల పాఠశాల ప్రవేశానికి చివరి తేదీ గడువును పొడగించాలన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్, ప్రజా సంఘాల. సీపీఐ, సీపీఎం, ఎఐవైఎఫ్, ఎమ్మార్పీఎస్,అంబేద్కర్ సంఘం నాయకులు బొర్ర సురేష్‌కుమార్, బోనగిరి ప్రభాకర్, బోనగరి రూపేష్, తిప్పారపు సురేష్, దొంతరవేన మహేష్, వడ్లూరి పర్శరాములు, కొత్త రాజ్‌కుమార్, ఉప్పులేటి శ్రీనివాస్, బోనగిరి నవీన్, తాడిచెట్టు భూమయ్య, మహంకాళి బాలయ్య, మోదుంపల్లి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన విద్యార్థి

**సిద్ధిపేట అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
దుబాయ్ కంట్రీలో షార్జానగరంలో జరుగుతున్న ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు సిద్ధిపేటకు చెందిన విరాట్‌ఆనంద్ క్రికెట్ అకాడమీ విద్యార్థులు పవనసుతహనుమాన్, లక్ష్మీమనికాంత్‌లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శనివారం సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీష్‌రావు విరాట్ ఆనంద్ క్రికెట్ అకాడమీ కోచ్ ముత్యాల ఆనంద్‌తోపాటు టోర్నమెంట్ గెలుపుకు కృషిచేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు.

## ప్రిన్సిపాల్‌కు ఘనసన్మానం



ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**హత్నూర, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా పనిచేసి, పదవీవిరమణ పొందిన ఆకుల బిక్షమయ్యకు శనివారం పాఠశాల విద్యార్థులు, సిబ్బంది శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. తక్కువకాలం పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసినప్పటికీ అందరి ఆదరాభిమానాలు పొందారని బిక్షమయ్య పనితీరును కొనియాడారు.

## నేటి నుంచి ఉరుసు ఉత్సవాలు

**టేక్మాల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
హజరత్ షాహిద్ అల్లాదర్గా ఉరుసు ఉత్సవాలు విజయవంతం చేయాలని మెదక్‌జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజహర్ కోరారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుసు ఉత్సవాలు నిర్వహించినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్‌షా అహ్మద్ నూరుల్లా హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకున్నట్లు పేర్కొన్నారు. భగవంతుడు దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటిచెప్పిన హజరత్ షాహిద్‌అల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో ఈనెల 2,3,4,వ తేదీన టేక్మాల్ దర్గాలో జరుగుతాయి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సంప్రదాయంగా జరుగుతాయన్నారు. టేక్మాల్ కేంద్రంలోని కింది వీధి నుంచి గ్రంధం చాదర్‌ను ప్రత్యేకప్రార్థనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాలో సమర్పిస్తారు. దర్గాను రంగురంగుల విద్యుత దీపాలతో అందంగా అలంకరిస్తారు ఉత్సవాలకు వివిధప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అందరూ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సు పెంచడం యువతకు అన్యాయం చేయడమే

**-బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్‌రంజన్‌గౌడ్**

**కాళ్లకల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ అధ్యాపకుల రిటైర్‌మెంట్ వయస్సును 60నుండి 65ఏళ్ళకు పెంచడం యువతకు యూనివర్సిటీలలో కొత్త ఉద్యోగావకాశాలను దూరం చేయడమేనని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్‌రంజన్‌గౌడ్ విమర్శించారు. శనివారం మండలంలోని కూచారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూనివర్సిటీ అధ్యాపకుల రిటైర్‌మెంట్ ప్రతిఫలాలు ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సును పెంచిందని, అధ్యాపకులు కూడా 60 ఏళ్లకే రిటైర్‌మెంట్ కోరుకుంటున్నారని, అందుకు తగ్గట్టుగా వారికి రిటైర్‌మెంట్ ఇస్తే వారిస్థానాల్లో యువతకు కొత్త ఉద్యోగాలు వచ్చేవని, కానీ ఇప్పుడు ఆ అవకాశం కూడా తెలంగాణయువతకు లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలలో చాలా ఖాళీలు ఉన్నాయని, వాటిని కూడా ప్రభుత్వం భర్తీ చేయడం లేదని అన్నారు. వెంటనే యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని, అలాగే రిటైర్‌మెంట్ వయస్సును పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తద్వారా యువతకు న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

**గుమ్మడిదల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంతపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాదేవత సరస్వతి అమ్మవారిని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈకార్యక్రమంలో గ్రామ పురోహితులు శంకర్‌శర్మ పాల్గొని చిన్నారులతో సరస్వతి పూజను నిర్వహించారు. అనంతరం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు జ్ఞానం ప్రాముఖ్యత వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యవాహ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు మార్గదర్శక సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగంపేటలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

**కొల్చారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో శనివారం చేనేత సంఘంలో గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శివ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుద్ధుల రమేష్, సాంబ, సత్యం, రాజు, బొద్దుల సత్యం, పాడెపు వెంకటేశం, పద్మ భూషణ్, ముద్దుల వెంకట్ నారాయణ, భూపతి, గోవర్ధన్, బుద్ధుల శేఖర్, ఇందూనూరి రాజు, లక్ష్మీనారాయణ, బుద్ధుల సాయి, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను విమర్శిస్తే సహించం

**-కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం**
**-కెసిఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్న సంగతి మరిచిపోయావా**
**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుపై అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనచేతకాక చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్‌పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం గజ్వేల్‌పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ గత పది సంవత్సరాలకాలం పాలనలో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారన్నారు. అంతేకాకుండా కెసిఆర్ ప్రభుత్వ హయాంలో చిన్న, పెద్ద వ్యాపారస్తులు సంతోషంగా తమ తమ పనులు చేసుకున్నారని, అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణరాష్ట్రాన్ని భారత దేశంలోనే ముందు వరుసలో నిలిపిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. కెసిఆర్ పట్టుకున్నది కట్టె కాదని కారు స్టీరింగ్ అని పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. కెసిఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్న నువ్వు కెసిఆర్‌ను విమర్శించే నైతిక అర్హత నీకు లేదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ భరతం పడతామని, కాంగ్రెస్ పార్టీని గద్దె దించేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. అసమర్థ రేవంత్‌రెడ్డి విధానాల వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. రేవంత్‌రెడ్డి ముందు నీ సిఎంకుర్చీని చూసుకో, నీమంత్రివర్గంలోనే అసమ్మతి ఉందని, నీపార్టీ ఎమ్మెల్యేలు నీపై అసమ్మతి రాగం వినిపిస్తున్నా నీకు ఏమాత్రం చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే తీవ్ర అసమ్మతితో ఉన్నారని, ముందు నీపార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికారు. నీ సిఎం కుర్చీ ఎప్పుడు ఉండిపోతుందో ఊడిపోతుందో నీకే తెలియని పరిస్థితిలో ఉన్నావని, కెసిఆర్‌పై అనుచితవ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. గద్దర్ గురించి మాట్లాడే నైతిక అర్హత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, గద్దర్‌పై కేసులు పెట్టి గద్దర్‌ను జైలులో వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గద్దర్‌పై హింసకు పాల్పడింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. రాష్ట్రంలో గద్దర్ అంటే ఒక బ్రాండ్ అని, తెలంగాణ రాష్ట్రం సాధించడంలో గద్దర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా మంత్రులలో, ఎమ్మెల్యేలలో, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అవినీతి అక్రమాలు ఏరులైపారుతుందని, నీమాటల తుంపిళ్లకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, యువజన విభాగం అధ్యక్షుడు స్వామిచారి, ఊడెం కృష్ణారెడ్డి, గంగిశెట్టి రవీందర్, పంబాల అర్చనశివకుమార్, ఉమర్, రమేష్,అహ్మద్,ప్రతాప్‌రెడ్డి,బిక్షపతి పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ అంకెల గారడిలాగా ఉంది

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు: అత్తు**

**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీలాగా ఉందని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అదికాస్త పట్టాలు తప్పిందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండడంతో పాటు రోడ్లు, నీరువంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుద్యోగులు, మహిళలు ఇలా అన్నిరంగాల వారికి మరోసారి కేంద్రంలోని బిజెపి సర్కారు మోసం చేసిందన్నారు. బీహార్‌లో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్‌లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. ఈబడ్జెట్ సంపన్నులకు కొమ్ము కాసేలా ఉందన్నారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి...**
**సిపిఐ జిల్లా కార్యదర్శి: పవన్**
కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు ఏవీ లేవన్నారు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి, ప్రత్యేకనిధుల కేటాయింపుపై ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. తెలంగాణకు ఐఐఎం, ఐఐటి, సైనిక్ పాఠశాలలు, కేంద్ర విద్యాసంస్థలు రావాల్సి ఉండగా అవేమీ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో బిజెపి ఎంపిలు విఫలమయ్యారని తెలిపారు. భారీబడ్జెట్‌లో తెలంగాణకు ఒకపైసా కూడా ప్రత్యేకంగా కేటాయించకపోవడం సరికాదన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి



ప్రమాదాల నివారణచర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరుతున్న యువకులు

**కొండపాక, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
కుకునూరుపల్లినూతన మండలానికి మూడవ తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన దండి సుజాతను మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకులు శనివారం ఆమె కార్యాలయంలో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు రోడ్డుప్రమాదాలను నివారించడానికి, తగుజాగ్రత్తలు తీసుకోవడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరగా, ఆమె స్పందిస్తూ ఆర్‌అండ్‌బి శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్రమంత్రి చేతుల మీదుగా ఎస్‌జీటీయూ డైరీ ఆవిష్కరణ

**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం డైరీని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మినిస్టర్ క్వార్టర్స్‌లో శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఎస్జీటీయూ రాష్ట్రశాఖపక్షాన ప్రాథమిక ఉపాధ్యాయులసమస్యలపై చర్చించడం జరిగింది. ఎస్జీటీలకు టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కొరకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఇటీవల సంగారెడ్డి జిల్లాలో చిన్నచిన్న కారణాలతో ముగ్గురు ఎస్జీటీ ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన విషయాన్ని విన్నవించగా, మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ ఈవిషయంపై అధికారులతో మాట్లాడతానని తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి అరికెల వెంకటేశం, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్జీటీయూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్‌రావు, రాష్ట్ర నాయకులు పద్మారెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుల ప్రభాకర్, నిమ్మల కిష్టయ్య, జింక అశోక్, గణేష్, లాలయ్య, సంగారెడ్డి, మెదక్‌జిల్లా మహిళా అధ్యక్షులు అరికెల నలిని, స్వర్ణలత, మంజీర, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి

**-గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మాదిగలు, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైద్రాబాద్‌లో నిర్వహించే లక్షడప్పులు వేల గొంతుల కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, గజ్వేల్‌మండల ఉపకార్యదర్శి గూడూరి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు గూడూరి బాబు, కార్యదర్శి ఎం.రాజు, కోశాధికారి గూడూరి ప్రవీణ్‌కుమార్, ఎస్సీ కాలనీ ప్రజలు, వివిధ సంఘాల పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మంగి ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా మండల మాజీ ఎంపిపి పాండుగౌడ్ శనివారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. బేతి మధుసూదన్‌రెడ్డి, మండల మాజీ యూత్ అధ్యక్షుడు కరుణాకర్, మేకల శ్రీనివాస్, బాలస్వామి, బాయికాడి వెంకటేష్, తాడెం బాబు, సాయికుమార్, నర్సింలుతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

## కాళ్లకల్‌లో ఘనంగా మార్కండేయ జయంతి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్తమార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు పుట్ట మహేందర్, కాళ్లకల్ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ బాలకిషన్, గుండు పుండరీకం, కుమార్, సత్యనారాయణ, డా.అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌నగర్‌లో బస్తీదర్శన్

**-సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్**



శ్రీనివాస్‌నగర్ బస్తీదర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్ దృశ్యం

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 14,15వ బ్లాక్‌లలో శనివారం బస్తీదర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్యజ్యోతి, జలమండలి అధికారులు నాయక్‌లత కలిసి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బస్తీదర్శన్‌లో పాల్గొని కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో గతంలో వేసిన అండర్ డ్రైనేజి పైప్‌లైన్ పాడవడంతో ప్రతి రోజు డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, ఫలితంగా దుర్వాసన వెదజల్లుతుండటంతో అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తేవడంతో స్పందించిన కార్పొరేటర్ కొత్త పైప్‌లైన్ కొరకు, సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు. 14వబ్లాక్‌లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మట్టి కుప్పలు, పిచ్చి మొక్కలు పెరగడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు బస్తీదర్శన్ దృష్టికితేగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ జిహెచ్‌ఎంసి శానిటేషన్ సిబ్బంది, విద్యుత్ సిబ్బందిత కలిసి ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలను పరిశుభ్రం చేయించారు. కార్యక్రమంలో పీటర్ సామ్యూల్, సామ్యూల్ వినయ్‌కుమార్, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, స్రామాట్, శాంతమ్మ, చాకలి నర్సింహా, సిఎం మల్లేష్, శ్రీకాంత్ నాయక్, శివకుమార్, హన్మంతు బైకాన్ నవీన్‌యాదవ్, ఈర్ల మహేష్, గోపి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచిన సిద్ధిపేట విద్యార్థి

**సిద్ధిపేట అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
అనురాగ్ యూనివర్శిటీలో పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ, టిజి ఎస్‌సిఈఆర్‌టి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో సిద్ధిపేట పట్టణంలోని ఇందిరానగర్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని సానియా సదాఫ్ ఇంగ్లీష్‌విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండో బహుమతి గెలుచుకోవడంతో పాట రూ.3వేల నగదు, మెడల్‌ను ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ జి.రమేష్ చేతులమీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఇందిరానగర్ పాఠశాల విద్యార్థిని, హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయ బృందాన్ని జి.రమేష్ అభినందించారు. అలాగే డిఈవో ఇ.శ్రీనివాస్‌రెడ్డి హెచ్‌ఎం రాజు ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థిని, ఆంగ్ల బృందమును అభినందించారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి

**బెజ్జంకి/సిద్ధిపేట అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అనాయ్యం జరిగిందని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో బిజెపి కూటమి ప్రభుత్వాలకు పెద్దపీట వేసి తెలంగాణపై పక్షపాతం చూపడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఒక్క ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలోని 8మంది బిజెపి ఎంపిలు ఉంటే నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలో ఉందని వివక్ష చూపడం సరికాదన్నారు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే కేంద్రానికి తెలంగాణపై అసలే ప్రేమ లేదని తెలిపోయింది బొమ్మల యాదగిరి అన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామాన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులను చూస్తే కేంద్రానికి తెలంగాణపై అసలే ప్రేమ లేదని తెలిపోయిందని డిసిసి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి అన్నారు. శనివారం ఆయన సిద్ధిపేటలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణకు రావాల్సిన వాట ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాని సిఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎంపిలు పలు మార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కేంద్ర సర్కార్‌కు దళిత, బలహీన వర్గాలపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన వెల్దుర్తికి చెందిన వెంకటేశ్వర్లుకు సిఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరైన 60వేల రూపాయల చెక్కును శనివారం బిఆర్ఎస్ శ్రేణులు అందజేశారు. గతంలో ఆయన అనారోగ్యానికి గురికావడంతో స్థానిక ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికృషితో చెక్కు మంజూరుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్ గౌడ్, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, తోట నరసింహులు, శ్రీనివాస్ గౌడ్, కిష్టయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్**

**గజ్వేల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
పదిసంవత్సరాల బిఆర్ఎస్‌పాలనలో మాజీముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేసిందేమీలేదని కాంగ్రెస్‌పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదిసంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి అధికారం కోల్పోవడంతో కెసిఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రజాపాలనతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. సంవత్సర కాలంలోనే రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశారని, సుమారు 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ బడుగు,బలహీన వర్గాలను ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. పదేళ్లలో గజ్వేల్ నియోజకవర్గాన్ని రెండుమూడు సార్లు తప్ప ఎప్పుడూ పర్యటించలేదని, ఒక ముఖ్యమంత్రిస్థాయిలో ఉండి నియోజకవర్గంలో పర్యటించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది 14 నెలలు గడిచినా ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. ఇప్పటికైనా గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించేవిధంగా కృషి చేయాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు డిపాజిట్లు దక్కవని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిపనిని స్వాగతించాలని, లేనిపోని విమర్శలుచేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.

## రాయపోల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్షులు రవికి నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**రాయపోల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
రాయపోల్‌మండల మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పుర్ర నర్సింలు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మైస రాములు,జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు చేబర్తి యాదగిరి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నూతనకమిటీ రాయపోల్ మండల అధ్యక్షులుగా వడ్డేపల్లి గ్రామానికి చెందిన అయ్యగల్ల రవి, ఉపాధ్యక్షులుగా మంతూర్ గ్రామానికి చెందిన బందారం సంతు, రాయపోల్ గ్రామానికిచెందిన మాసాన్‌పల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా టెంకంపేట నర్సింలు, కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేశం, కోశాధికారిగా రాంసాగర్ గ్రామానికిచెందిన కొనింటి లక్ష్మణ్, సలహాదారులుగా ఉషనగల్ల శ్రీనివాస్, రామోళ్ల స్వామి, గజ్వేల్ రాంచంద్రం, మన్నె గణేష్, ఉషనగల్ల నర్సింలులు ఎన్నికయ్యారు. అనంతరం లక్ష డప్పులు, వేల గొంతుకలు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆనంతరం నూతనమండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ హక్కుల కోసం పోరాడుతూ మాదిగ జాతిని అందరినీ ఏకంచేసి ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష దప్పులు, వేల గొంతుల సభకు మండలం నుండి అత్యధికసంఖ్యలో ప్రజలు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా మార్కండేయ జయంతి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీవెంకటేశ్వర ఆలయంలో శనివారం పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో మార్కండేయజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలో పద్మశాలిసంఘం నాయకులు గజం వెంకటేశం,శ్రీకాంత్,శేఖర్,నాగరాజు,శ్రీనివాస్,నాగరాజు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వాడ్ బ్లాక్ నూతన కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ హుస్నాబాద్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని శనివారం పార్టీ జిల్లా కార్యదర్శి అందె బీరన్న ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పార్టీ నియోజకవర్గ అధ్యక్షులుగా రాగుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా గీకురు చిరంజీవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్థాపించిన పార్టీలో పనిచేయడం సంతోషంగా ఉందని, తన నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం

**కొండపాక, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**
కుకునూరుపల్లి మండలాలనికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ దండి సుజాతను శనివారం కుకునూరుపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి అధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి తహసీల్దార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదరి ్శ దాసరి స్వామి, నాగరాజు, ఉపాధ్యక్షుడు సున్నం అశోక్, బోనాల రాజు, కూరెళ్ల నాగేందర్‌రెడ్డి, రెడ్డమైన లింగ, కోరే సంతోష్, మోర్చా అధ్యక్షులు, కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు కార్పెట్స్, బెడ్‌షిట్స్, దుప్పట్ల పంపిణీ

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మెదక్ పట్టణంలోని ప్రభుత్వ పట్టణ గురుకుల పాఠశాలను శనివారం మెదక్‌జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి, మండలవిద్యాధికారి నీలకంఠంలు సందర్శించి వసతులు, నిర్వహణ గురించి పరిశీలించి, విద్యార్థులకు ఈసంవత్సరం ప్రభుత్వం అందించిన కార్పెట్స్, బెడ్‌షిట్స్, దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, ఉపాద్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతి

**కొల్చారం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
కడుపునొప్పి భరించలేక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన కొల్చారం తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. కొల్చారం ఏఎస్ఐ తారాసింగ్ కథనం ప్రకారం.. కొల్చారం తాండాకు చెందిన లంబాడి రవీందర్ (27) అదే కొల్చారంలోని పోస్ట్ ఆఫీస్‌లో బీపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. రవీందర్ కళ్లకు పస్కలు కావడంతో ఎంత చూపించినా తగ్గలేదు. పస్కలతో లివర్ పాడయి కడుపులో నొప్పి వస్తుంది. అట్టి నొప్పి భరించలేక శుక్రవారం ఉదయం తన ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇట్టి విషయాన్ని తన భార్యతో తెలుపగా తన భార్య, కుటుంబ సభ్యులు అందరూ కలిసి వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని బహదూర్‌పల్లిలోగల ఎస్వీ సూపర్‌స్పెషాలిటీ ఆసు పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం ఉదయం రవీందర్ మృతి చెందాడు. మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని అంత్యక్రియలు నిమిత్తం కుటుంబసభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తారాసింగ్ తెలిపారు.